సామాన్యుడి ఆయుధం


# తెలంగాణ ప్రభ

బుధవారం, ఏప్రిల్ 17, 2024

డిజిటల్



తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలతో పాటు విదేశాలకు వెళ్తున్న తెలంగాణ కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్తున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం తీసుకురాబోతున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి ఇందులో ఓ ఐఏఎస్ అధికారితో పాటు సిబ్బందిని నియమిస్తామన్నారు. సెప్టెంబర్ 17 లోపు ఈ వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేసే బాధ్యత నేను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. మంగళవారం తాజ్ డెక్కన్ లో గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడితూ.. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నాయని.. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్న వారి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఉందన్నారు.



## గల్ఫ్ కార్మికులకు
# గుడ్ న్యూస్

2 లో..

- తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు
- సెప్టెంబర్ 17 లోగా అమలు
- సీఎం రేవంత్‌రెడ్డి



## గుడి చెరువు పనులు
# వేగంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- అభివృద్ధి పనుల పరిశీలన

3 లో..



## ధాన్యం కొనుగోల్లు వేగంగా చేపట్టాలి

కొనుగోలు కేంద్రాల పరిశీలనలో
అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

4 లో..



## కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

- తన అరెస్ట్ అక్రమమంటూ రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు
- సెలవులో ఉన్న ప్రత్యేక కోర్టు జడ్జి
- దీంతో 22 లేదా 23వ తేదీకి వాయిదాపడిన విచారణ

**తెలంగాణ ప్రభ, ఢిల్లీ :** ఢిల్లీ మద్యం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి సెలవులో ఉన్నారు. దీంతో ఆమె విచారణ వాయిదా పడింది. ఈ నెల 22న లేదా 23వ తేదీన న్యాయస్థానం వాదనలు విననుంది. మద్యం కేసులో తాను నిర్దోషినని, తనపై అక్రమంగా కేసు పెట్టారని, కాబట్టి తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆమె కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఈరోజు విచారణ జరగాల్సి ఉన్నప్పటికీ జడ్జి సెలవులో ఉండటంతో వాయిదాపడింది. సీబీఐ తనను అరెస్ట్ చేసిన కేసులోనూ కవిత నిన్న బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కూడా 22వ తేదీన విచారణ జరగనుంది.



## మాదిగలకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** షాపూర్ నగర్ ఉషోదయ టవర్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశ పాగ రామచంద్ర మాదిగ మాట్లాడుతూ బే షరతుగా రేవంత్ రెడ్డి మాదిగ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు .ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ కాంగ్రెస్ కట్టుబడి ఉందని అబద్ధాలు పలుకుతు మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ చేస్తుందంటే హాస్యాస్పదంగా ఉంది మాదిగల అంటే కేవలం నామినేట్ పోస్టులకి పరిమితం చేసేలాగా చర్యలు ఉన్నాయన్నారు కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు కట్టుబడి ఉంటే జాతీయ నాయకులు మల్లికార్జున్ కరిగేతో వాగ్దానం ఇప్పించాలి, కాంగ్రెస్ పార్టీ అంటేనే రెడ్డిలు మాల సామాజిక వర్గం ఏలుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు బీసీలకు సమ న్యాయం జరగట్లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ తోకల చిరంజీవి, వంగ ప్రణయ్, వడ్డేపల్లి శివ స్వామి, సిలివేరు శ్రీనివాస్, రాస మల్ల యాదగిరి, యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు నడిమి దొడ్డి సలోమి పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికులకు గుడ్ న్యూస్

- తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు
- సెప్టెంబర్ 17 లోగా అమలు
- సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలతో పాటు విదేశాలకు వెళ్తున్న తెలంగాణ కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్తున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానం తీసుకురాబోతున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి ఇందులో ఓ ఐఏఎస్ అధికారితో పాటు సిబ్బందిని నియమిస్తామన్నారు. సెప్టెంబర్ 17 లోపు ఈ వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేసే బాధ్యత నేను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. మంగళవారం తాజ్ డెక్కన్ లో గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడితూ.. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నాయని.. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్న వారి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఉందన్నారు.

ఓవర్సీస్ కార్మికుల కోసం ఫిలిప్పీన్, కేరళలో మంచి విధానం ఉందని ఈ విషయంలో ఇతర దేశాలు, రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానంపై అధ్యయనం చేస్తున్నామన్నారు. అన్నీ అధ్యయనం చేసి తెలంగాణ ప్రభుత్వం కూడా సమగ్ర విధానం రూపొందిస్తామన్నారు. గల్ఫ్ కార్మికులకు చనిపోతే రూ.5 లక్షలు ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించామని రాబోయే రోజుల్లో రైతు బీమా ఉన్నట్లుగానే గల్ఫ్ కార్మికులకు బీమా సౌకర్యం ఏర్పాటు ఆలోచన చేస్తున్నామన్నారు. ఏ దేశంలోనైనా తెలంగాణ బిడ్డలు ఇబ్బందుల్లో ఉంటే వారు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించేలా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామన్నారు. విదేశాల్లో కాయకష్టం చేసి రూపాయి రూపాయి కూడబెట్టుకుని ఇక్కడ ఏదైనా ఆస్తులు కొనుకుంటే అలాంటి ఆస్తులు వివాదాల్లో చిక్కుకుంటున్నాయని అలాంటి ప్రాపర్టీకి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కొన్ని కుటుంబాల్లోని వారు విదేశాలకు వెళ్తే ఇక్కడ ఉండే వారి తల్లిదండ్రుల ఆరోగ్యం చూసుకునే వారు ఉండరని అందువల్ల విదేశాలకు వెళ్లిన వారి ఆరోగ్యంతో పాటు ఇక్కడ ఉన్న వారి పేరెంట్స్ ఆరోగ్యం, ఇతర సహాయం అందించేలా వారి వివరాలు కూడా ప్రభుత్వం నమోదు చేసుకునేలా ఆలోచన చేస్తున్నామన్నారు. వారి పిల్లల చదువుల కోసం రెసిడెన్సియల్ స్కూళ్ల ఏర్పాటు కోసం ఆలోచన చేస్తోందన్నారు. అయితే ఈ అంశం రాష్ట్ర పరిధితో పాటు కేంద్ర పరిధిలోని అంశం అని అందువల్ల జాతీయ స్థాయిలో మీ ప్రతినిధులు ఉండాలని అందువల్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.




## ఓటు హక్కు వినియోగంపై అవగాహన

### కోనరావుపేట, వీర్నపల్లిలో స్వీప్ ఆధ్వర్యంలో రంగోలి, మెహందీ పోటీలు

**తెలంగాణ ప్రభ, సిరిసిల్ల :** రానున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుకు స్వీప్ ఆధ్వర్యంలో రంగోలి, మెహందీ పోటీలు నిర్వహించారు. స్వీప్ ఆధ్వర్యంలో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు కోనరావుపేట, వీర్నపల్లి మండల కేంద్రంలోని మండల సమాఖ్య భవనాల్లో మంగళవారం రంగోలి పోటీలు నిర్వహించారు. సమాఖ్య బాధ్యులు 'ఐ ఓటు ఫర్ ష్యూర్' ఓటు హక్కు నా బాధ్యత' పేరిట ముగ్గులు వేశారు. అనంతరం అందరూ కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టె శ్రీనివాస్ డీపీఎంలు, ఏపీఎంలు, మహిళా సమాఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.





## సమస్యల పరిష్కారం కోసమే కాంగ్రెస్ పార్టీలోకి

### చెన్నమనేని శ్రీనివాసరావు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని కోరుట్ల నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలైన చక్కెర కర్మాగారం పునః ప్రారంభం, గల్ఫ్ కార్మికుల సమస్యలకు పరిష్కారం, బీడీ కార్మికుల కోసం అండగా ఉండి వారి హక్కుల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు చెన్నమనేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెన్నమనేని శ్రీనివాస రావు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవకు అంకితం అవ్వాలని దృఢ సంకల్పంతో ఒక సైనికుని వలె కాంగ్రెస్ పార్టీలో పనిచేయడానికి కోరుట్ల నియోజక వర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కు అండగా ఉంటూ జీవన్ రెడ్డి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్ ల నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరానని నాకు ఎలాంటి రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రజాసేవ చేయాలని సంకల్పం ఉన్నందువల్లే అనేక సంవత్సరాలు ఒంటరిగా పోరాడి ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కాంగ్రెస్ పార్టీ లో చేరానని కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అయినా ప్రజలకు సేవ చేయాలని కోరికలయిన నెరవేర్చుకోవచ్చు అనే తీవ్రంగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు.



## ప్రజలకు ఏం అభివృద్ధి నందిస్తారు

### బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)** మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ కమ్యూనిటీ హాల్ గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర సమయంలో ప్రజలను పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి డమ్మీ అభ్యర్థిగా సునీతమ్మను ఎంపీ అభ్యర్థిగా నిలిపి బిజెపి గెలుపుకు తోడ్పాటునం దిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ప్రజలకు కష్టాలు మొదలయ్యాయన్నారు . గత 10 ఏళ్లలో ఎన్నడూ కనబడని వాటర్ ట్యాంకర్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి జోరుగా తిరుగుతూ ప్రజలకు నీటి కష్టాలను గుర్తు చేస్తున్నాయన్నారు.కెసిఆర్ ప్రభుత్వం లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి ఎదిగింద న్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఐటీ రంగంలో పెట్టుబడులు తేవడం, ఫ్లై ఓవర్లు నిర్మించడంలో అభివృద్ధి పథంలోకి నడిపిన ఘనత కెసిఆర్ దేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపి పార్టీకి ఓటు వేసినట్లే. మిత్రులారా ఆలోచించండి.. ఆగం కాకండి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయండి. మల్కాజిగిరి కి సంబంధంలేని కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు ఇక్కడికి వచ్చి పోటీ చేస్తున్నారు వారికి మల్కాజిగిరి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ ప్రచారంలో ప్రతి నాయకుడు, నాయకుడు ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ గెలుపు అవసరాన్ని ప్రజలకు వివరించాలన్నారు. గత 20 ఏళ్లుగా పదవులు వచ్చినా, రాకున్నా ప్రజా క్షేత్రంలో ఉంటూ ఎన్నో వైద్య శిబిరాలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉపాధి కల్పనతో ప్రజల్లో మమేకమైన నాయకుడు మన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అని, ఇటువంటి నేతను ఎంపీగా గెలిపించు కుంటే అభివృద్ధి రెట్టింపు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేపట్టాలి

### కొనుగోలు కేంద్రాల పరిశీలనలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్



**తెలంగాణ ప్రభ, సిరిసిల్ల :** వరి ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బోనాల, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం, మండలంలోని పదిర, హరిదాస్ నగర్, వెంకటాపూర్, అలాగే వీర్నపల్లి, భూక్యారెడ్డి తండా, బాబాయ్ చెరువు తండాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కల్పించిన వసతులు, రిజిస్టర్లు, తూకాలు, నూతనంగా ప్రవేశ పెట్టిన ఐరిస్ విధానం, ట్యాబ్ ఎంట్రీలు పరిశీలించి, అధికారులు, నిర్వాహకులతో మాట్లాడారు. నిబంధనల ప్రకారం రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2203, గ్రేడ్ బీ రకానికి రూ.2183 నిర్ణయించిదని వెల్లడిం చారు. దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవం




**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వేద హై స్కూల్ లో కరస్పాండెంట్ తెల్ల అక్షర రవికుమార్ ఆధ్వర్యంలో శ్రీవేద హై స్కూల్ వార్షికో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా బోధన్ విద్యా వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుక లను ప్రారంభించారు. ఈ వేడుకల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు డాన్స్ స్టెప్పులతో హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థు లకు అలరింపజేశారు. వారి డాన్స్ లను చూసి విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహం లో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తెల్ల రవికుమార్ హైస్కూల్ ఉపాధ్యాయులు పవన్, రమేష్ సాయినాథ్, నాగరాజు,భీం రావు, రేస్మా, నిర్మల, సంగీత, షామిలి, విద్యార్థిని విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా 2024 సైమా అవార్డ్స మహోత్సవం

### అంబరాన్నంటిన సాంస్కృతిక వార్షికోత్సవ వేడుకలు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** హైదరాబాద్ నగరం నడిబొడ్డులో గల రవీంద్ర భారతి ఆడిటోరియంలో సోమవారం సైమా 2024 అవార్డుల మహోత్సవం వేడుకలు అంబరాన్నంటాయి. సైమా రిజిస్టర్ల సొసైటి నెంబర్ 36/2018 (క్రిస్టియన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూటషన్ మేనేజ్మెంట్ అసోసియేషన్ లో ఉన్న సుమారు 100 స్కూళ్లలో దాదాపు 25 పాఠశాలలు ఈ సాంస్కృతిక వేడుకలలో పాల్గొని ఆటపాటలతో మంత్ర ముగ్దులను చేస్తూ అద్భుతమైన ప్రదర్శనలు చేశారని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ సైమా కన్వీనర్ డి రాజేశ్వర్ రావు, సైమా లీగల్ అడ్వైజర్ రాజు అలెక్స్, క్రిస్టియన్ మైనారిటి ఫైనాన్స్ చైర్మన్ దీపక్ జాన్, సెయింట్ పీటర్స్ ఎడ్యుకేషన్ ఇంస్టిట్యూషన్ చైర్ పర్సన్ విద్యా స్రవంతి,డాక్టర్ జెట్టి ఎ ఆలివర్, నటులు క్రిష్ణ తేజ, జగదీశ్వరీలు హాజరై వేడుకలను తిలకిం చారు. విజేతలకు తమ చేతుల మీదుగా సైమా అవా ర్డులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సైమా ప్రెసెడెంట్ డాక్టర్ పి జోసఫ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న క్రైస్తవ విద్యా సంస్థలన్ని కలిసి ముఖ్యంగా బడ్జెట్ స్కూల్స్ అన్ని ఐక్యంగా ఏర్పడి పేద పిల్లలకు అనాథ పిల్లలకు బాలికలకు , ఒకే కుటుంబంలో ఉన్న ముగ్గురు పిల్లలో ఒకరికి ఉచిత విద్యను అందిస్తూ మురికివాడలలో ఉన్న విద్యార్థులకు వెనుకబడిన విద్యార్థులకు విద్యానందిస్తూ చిన్నారులకు బంగారు భవిష్యత్తును ఇస్తున్నామన్నారు. అనేక రకాలుగా పిల్లలకు పేదలకు అనాథలకు సేవా కార్యక్ర మాలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో అందరి సహకారంతో సైమా ద్వారా దేశంలో నిరక్షరాస్యత నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామన్నారు. విద్యా ర్థులకు ఆటలపోటీలు, ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులకు హెల్త్ క్యాంప్స్ నిర్వహిస్తామన్నారు. కుల,మత, వర్గ విబేధాలు లేకుండా అందరికి సమానంగా సమాజంలో నైతిక విలువలను పెంపొం దించడానికి క్రుషి చేస్తామన్నారు. ఈ సైమా కార్యక్ర మానికి హాజరైన అతిరథ మహారథుల అందరికి ధన్య వాదాలని, వారి సలహాలు సూచనలు తప్పకుండా పాటిస్తామని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో సైమా జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి శేఖర్, ట్రెజరర్ జి డేవిడ్, డాక్టర్ జీవన్ సూర్య, డాక్టర్ ప్రభు డిడి, వైస్ ప్రెసిడెంట్ పద్మా, పిఏ పౌల్ రాయ్, మేరి రేణుకా రెడ్డి, ఎస్ ప్రియదర్శిని, టి సునీత, పాల్గొన్నారు.